www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 203 ఆదివారం 15 - 12 - 2024 ఎడిటర్ : పి. జయరాం పేజీలు : 8 వెల : 4

## విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



6

## నాడు దేశాన్ని జైలుగా మార్చారు

### కాంగ్రెస్‌పై మోదీ ఫైర్



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో రెండు రోజులపాటు జరిగిన చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ శనివారం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన గత కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. 1975లో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగం కల్పించిన హక్కులన్నింటినీ హరించారని, దేశాన్ని జైలుగా మార్చారని మోదీ ఆరోపించారు. 'రాజ్యాంగం 25 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు చిరిగిపోయింది. నాడు (1975లో) ఎమర్జెన్సీ విధించారు. రాజ్యాంగ హక్కులన్నీ హరించబడ్డాయి. దేశాన్ని జైలుగా మార్చారు' అని

## 4 రాష్ట్రాల్లోనూ అత్యధిక రోడ్డు ప్రమాదాలు..!

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ..!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే దేశంలోని నాలుగు రాష్ట్రాల వివరాలను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గడ్కరీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఏటా 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వీరిలో 60 శాతం మంది 18-34 ఏళ్ల మధ్య వయస్కులేనని తెలిపారు. 2024 చివరి నాటికి ప్రమాదాలు, మరణాలు 50 శాతం తగ్గుతాయని తాను చెప్పానన్నారు. ప్రమాదాల సంఖ్య తగ్గింపు విషయాన్ని పక్కనపెడితే.. పెరిగిందన్న విషయం ఒప్పుకోవడంలో తనకు ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రభుత్వం తరపున ఎంత చేసినా ఇప్పటికీ చాలా మంది ప్రజలు చట్టానికి భయపడడం లేదన్నారు. అత్యధిక రోడ్డు

2

## మాదిగలకు అన్యాయం

# జరగనివ్వను


- మాదిగల కోసం అనుకూల నిర్ణయం తీసుకుంటాం
- ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ విధానం స్పష్టంగా తెలియజేశాం
- సుప్రీంకోర్టు తీర్పులో కాంగ్రెస్ ప్రభుత్వ క్రియాశీల పాత్ర ఉంది
- నా రాజకీయ ప్రస్థానంలో మాదిగ సామాజిక వర్గం పాత్ర ఎంతో ఉంది : సీఎం రేవంత్ రెడ్డి



తొలిఅడుగు, హైదరాబాద్ : గ్లోబల్ మాదిగ డే-2024 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఒక స్పష్టమైన ప్రకటన చేశారని, మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని చెప్పారన్నారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ విధానం స్పష్టంగా తెలియజేసామని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సుప్రీం కోర్టులో పెండింగ్ లో ఉన్న మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించేలా దామోదర రాజనర్సింహ నేతృత్వంలో

2

## 18 వేల మంది భారతీయులు వెనక్కి!



### ట్రంప్ అధ్యక్షుడు కాగానే భారత్‌కు పంపించే అవకాశం

తొలిఅడుగు డెస్క్ : అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల హామీ మేరకు లక్షలాది మంది అక్రమ వలసదారులను వారి సొంత దేశాలకు పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు అమెరికా నుంచి పంపించాల్సిన 15 లక్షల మంది జాబితాను యూఎస్ ఇమిగ్రేషన్

2

## అల్లు అర్జున్‌ను పరామర్శించిన చంద్రబాబు



తొలిఅడుగు, అమరావతి : సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసులో అరెస్టయి విడుదలైన టాలీవుడ్ నటుడు

2

## హాస్టళ్ల దుస్థితికి బీఆర్ఎస్సే కారణం



తొలిఅడుగు, ఖమ్మం: తెలంగాణ ప్రభుత్వ హాస్టళ్ల పెండింగ్ మెస్ ఛార్జీలన్నీ మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి కొన్ని నెలల మెస్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని భట్టి చెప్పారు. ప్రస్తుతం అన్నీ బిల్లులను మంజూరు చేసినట్లు

2

## మాకు ఎలాంటి కక్ష్య లేదు

### అల్లు అర్జున్ అరెస్టుపై స్పందించిన మంత్రి సీతక్క





తొలిఅడుగు, హైదరాబాద్ : సినీహీరో అల్లు అర్జున్ అరెస్టుపై మంత్రి సీతక్క స్పందించారు. అల్లు అర్జున్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదని అన్నారు. ఆయన అరెస్టు ప్రక్రియ చట్టానికి లోబడే జరిగి ందని, చట్టం ఎవరికి చుట్టం కాదని అన్నారు. ఎవరం ఈ విషయంలో జోక్యం చేసుకోలేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి అల్లు అర్జున్ భార్య బంధవులే. మెగాస్టార్ చిరంజీవిసైతం కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. కక్ష్య పెట్టుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ నేతలకు లేదని సీతక్క అన్నారు.

2

## సరికొత్త రికార్డు

### పెద్దఎత్తున సంక్షేమం, అభివృద్ధి

2



# నాడు దేశాన్ని జైలుగా మార్చారు

మొదటిపేజీ తరువాయి మోదీ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని గాంధీ కుటుంబం అవమానించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం గొంతు నొక్కిందని విమర్శించారు. ప్రజల మద్దతు లేకుండానే కాంగ్రెస్ పార్టీ దేశాన్ని పాలించిందని వ్యాఖ్యానించారు. దళిత నేత సీతారాం కేసరిని కాంగ్రెస్ పార్టీ అవమానించిందని, ఆయనను బాత్రూమ్‌లో బంధించిందని మోదీ గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలకులు ఎమర్జెన్సీ విధించి వేల మందిని జైళ్లకు తరలించారని ఆరోపించారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్ ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజించారని మండిపడ్డారు.

# 4 రాష్ట్రాల్లోనూ అత్యధిక రోడ్డు ప్రమాదాలు..!

మొదటిపేజీ తరువాయి ప్రమాదాలు నమోదవుతున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ ముందున్నది. ఉత్తరప్రదేశ్‌లో 23,652, తమిళనాడులో 18,347, మహారాష్ట్రలో 15,366 మధ్యప్రదేశ్‌లో 13,798 ప్రమాదాలు జరిగాయన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో 1,457 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని.. ఆ తర్వాత బెంగళూరులో 915 మంది, జైపూర్‌లో 850 మృతి చెందారన్నారు. ప్రమాదాల్లో ఇంత మంది చనిపోతున్నాయని చట్టానికి ఎవరూ పడడం లేదంటూ ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కొందరు హెల్మెట్ ధరించడం లేదని.. కొందరు ట్రాఫిక్‌లో సిగ్నల్స్‌ని ఉల్లంఘిస్తున్నారని లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమసయంలో వివరించారు. భారతదేశంలో బస్సు బాడీలను తయారు చేయడంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బస్సుల్లో కిటికీలకు దగ్గరలో సుత్తి ఉండాలని.. ప్రమాదం జరిగిన సమయంలో సులువుగా బయటపడవచ్చన్నారు. అంతర్జాతీయ సదస్సులకు హాజరయ్యేందుకు వెళ్లినప్పుడల్లా భారత్‌లో రోడ్డు భద్రతా వ్యవస్థ గురించి మాట్లాడేందుకు ఇబ్బందికరంగా ఉంటుందని.. తలెత్తుకునే పరిస్థితి లేదని.. ముఖాన్ని దాచుకునే ప్రయత్నం చేస్తున్నానన్నారు. కొద్దిరోజుల కిందట కుటుంబం సైతం ప్రమాదం బారినపడ్డామని.. దేవుడి దయతో బతికి బయటపడ్డామన్నారు.

# 18 వేల మంది భారతీయులు వెనక్కి!

మొదటిపేజీ తరువాయి అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ) సిద్ధం చేసింది. నవంబర్‌లో విడుదల చేసిన ఈ జాబితాలో 17,940 మంది భారతీయులు ఉన్నారు. తాను అధికారంలోకి వస్తే అక్రమ వలసదారులను వెనక్కు పంపడానికి అమెరికా చరిత్రలోనే అతి పెద్ద కార్యక్రమాన్ని చేపడతానని ట్రంప్ హామీ ఇచ్చారు. జనవరి 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆ తర్వాత అక్రమ వలసదారులను సొంత దేశాలకు పంపించే చర్యలను అమెరికా ప్రభుత్వం చేపట్టే అవకాశం ఉంది. కాగా, ప్యూ రిసెర్చ్ సెంటర్ అనే సంస్థ డాటా ప్రకారం అమెరికాలో 7.25 లక్షల మంది భారతీయులు అక్రమంగా నివసిస్తున్నారు. అమెరికాలోని అక్రమ వలసదారుల్లో మెక్సికో, ఎల్ సాల్వడర్ దేశాలకు చెందిన వారి తర్వాత భారతీయులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో 90 వేల మంది భారతీయులు అక్రమంగా అమెరికా సరిహద్దు దాటే ప్రయత్నంలో భద్రతా సిబ్బందికి చిక్కారు.

# అల్లు అర్జున్‌ను పరామర్శించిన చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి అల్లు అర్జున్ ను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పరామర్శించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఫోన్ చేసి అరెస్టుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పుష్ప-2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌కు ఫ్యామిలీతో వచ్చిన బన్నీని చూసేందుకు వచ్చిన అభిమానుల మధ్య జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ ఘటనలో పోలీసులు కేసు నమోదు చేసి సినిమా థియేటర్ నిర్వాహకులను అరెస్టు చేయగా నిన్న అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు పంపించారు. శనివారం బెయిల్‌పై విడుదలై ఇంటికి వచ్చిన సందర్భంగా బన్నీని పరామర్శించేందుకు సినీ సెలబ్రిటీలు అల్లు నివాసానికి చేరుకున్నారు. ప్రముఖ దర్శకుడు కె రాఘవేందర్‌రావు, దర్శకుడు సుకుమార్, త్రివిక్రమ్, నిర్మాత దిల్ రాజ్, వంశీ పైడిపల్లి, కొరటాల శివ, మైత్రీ మూవీ మేకర్ నిర్మాతలు, హీరోలు విజయ్ దేవరకొండ పరామర్శించారు.

# మాకు ఎలాంటి కక్ష్య లేదు

మొదటిపేజీ తరువాయి ఇదిలాఉంటే.. అల్లు అర్జున్ అరెస్టుపై రాజకీయ దుమారం రేగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అల్లు అర్జున్ ను కావాలనే అరెస్టు చేసిందని ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో అల్లు అర్జున్ అరెస్టుపై సీఎం రేవంత్ రెడ్డిసైతం స్పందించారు. దేశంలో గతంలో సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ వంటి అనేక మంది కూడా అరెస్ట్ అయ్యారని, సెలబ్రిటీ అయినంత మాత్రాన చట్టానికి అతీతులు కాదని అన్నారు. సినిమా విడుదల వేళ రూ. 300 టికెట్ ను రూ. 1300 చేసి బెనిఫిట్ షో చేశారని, బెనిఫిట్ షో తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయారని గుర్తు చేశారు. సినిమా హాల్ వాళ్లను అరెస్ట్ చేశారని, 10రోజుల తరువాత అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారని అన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా వెళ్లడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అల్లు అర్జున్ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని చెప్పిన సీఎం.. అల్లు అర్జున్ ను అరెస్ట్ చేస్తే అడుగుతున్నారని, చనిపోయిన మహిళ, ఆమె కుమారుడి గురించి ఎవరూ అడగడం లేదని అన్నారు.

# ప్రభుత్వ హాస్టళ్ల దుస్థితికి బీఆర్ఎస్సే కారణం

మొదటిపేజీ తరువాయి వెల్లడించారు. పిల్లల ఆహారంలో ఎక్కడా కల్తీ ఉండకూడదని, నాణ్యత లోపించినట్లు ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. పొరపాటున తేడా వచ్చినా సహించేది లేదని, ఉపేక్షించే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బోనకల్‌లోని ప్రభుత్వ హాస్టల్‌ను భట్టి విక్రమార్క సందర్శించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. “ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలలు, హాస్టళ్ల మెనూ ఛార్జీలను పట్టించుకోలేదు. అదే పెద్దలు నేడు పాఠశాలలు సందర్శించి భోజనం బాగోలేదంటూ ఆరోపణలు చేస్తున్నారు. వారికి కనీసం సిగ్గు అనిపించడం లేదు. పాఠశాలలు, హాస్టళ్లు ఈ విధంగా కావడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కారణం కాదా?. మీ లాగా కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు చేయడం లేదు. బాధ్యతగా అంకిత భావంతో పని చేస్తున్నాం. మేము మాటలు చెప్పడం కాదు, చేతల్లో చేసి చూపిస్తాం. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ కోసం పాటుపడుతున్నాం. అందుకే అన్నీ ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలకు బలమైన ఆహారం అందించేందుకు నిర్ణయించాం. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఒకే రకమైన డైట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.

# సరికొత్త రికార్డు




తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పెద్దఎత్తున సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, టీడీపీ పార్టీపై ప్రజల్లో అభిమానం పెరిగిపోయింది. ఈ మేరకు అక్టోబర్ 26 నుంచి చేపట్టిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డులు నమోదు చేసింది. టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారి సంఖ్య ఏకంగా 73 లక్షలకు చేరింది. సరికొత్త రికార్డుతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నిండిపోయింది. రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో నిలిచాయి. 73 లక్షల మందిలో 85 వేల మంది తెలంగాణ ప్రజలు సభ్యత్వం పొందారు. అయితే ఈ కార్యక్రమంపై మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం నాడు సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సభ్యత్వ నమోదుపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కష్టపడి పని చేసిన నేతలను ముఖ్యమంత్రి అభినందించారు. కేడర్ పనితీరుపై చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు టీడీపీ నేతలతో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రతి నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యత్వం తీసుకునేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని చెప్పారు. సభ్యత్వ నమోదుతో బలమైన టీడీపీ ఆర్మీని తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు వారిని ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా కార్యకర్తలను ఆర్థికంగా పరిపుష్టి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అలా చేయడం ద్వారా భవిష్యత్తులో వారు పార్టీకి బలమైన కార్యకర్తలుగా మారుతాయని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు ప్రజలకు, పార్టీకి సేవ చేయకుండా ఏళ్లపాటు పార్టీలో కొనసాగుతున్న వారిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. అలాంటి నేతలు పదవులు కావాలని అడగడం ఏమాత్రం సరికాదని సీఎం చంద్రబాబు అన్నారు. కష్టపడందే ఏదీ రాదనే విషయం ప్రతీ ఒక్కరూ గ్రహించాలని పార్టీ సూచించారు. కొందరు ఎమ్మెల్యే అయిపోయామనో, పదవులు వచ్చేశాయనో పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రైనా, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు ఏది వచ్చినా అది కేవలం పార్టీ వల్ల మాత్రమే వచ్చాయనే విషయాన్ని నేతలు దృష్టిలో పెట్టుకోవాలని స్పష్టం చేశారు.

# మాదిగలకు అన్యాయం జరగనివ్వను



మొదటిపేజీ తరువాయి న్యాయవాదులను నియమించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుప్రీంకోర్టులో తీర్పు దానంతట అదే రాలేదు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీల పాత్ర పోషించిందని, సుప్రీంకోర్టు తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని శాసనసభ వేదికగా మేం స్పష్టంగా ప్రకటించామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ సమస్యలా ఈ సమస్య జఠిలం అయిందని, కానీ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మీ వాదనలో బలం ఉంది.. మీకు న్యాయం చేయాలన్న ఆలోచన మా ప్రభుత్వానికి ఉందని, న్యాయపరమైన చిక్కులు రాకుండా అమలు చేసేలా అధ్యయనం చేసేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రి వర్గ ఉపసంఘం వేసామని సీఎ రేవంత్ రెడ్డి తెలిపారు.అంతేకాకుండా..’ 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యుడీషియల్ కమిషన్ ను కూడా నియమించాం..మరో వారం రోజుల్లో నివేదిక ఇచ్చే అవకాశం ఉంది.. సీఎం పేషీలో మాదిగలు ఉండాలని డా.సంగీత ని నియమించుకున్నాం. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వీసీగా ఒక మాదిగ సామాజిక వర్గం వ్యక్తిని నియమిం చాం.ఐఐటి వీసీగా, విద్యా కమిషన్ మెబర్ గా, ఉన్నత విద్యా శాఖలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాం.పగిడి పాటి దేవయ్య ని స్కిల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్ గా నియమించుకున్నాం అడగకముందే మాదిగ సామాజిక వర్గానికి అందరికంటే ఎక్కువ అవకాశాలు కల్పిస్తున్నాం..ఈ ప్రభుత్వం మీకు అన్యాయం జరగనివ్వదు.. న్యాయం చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తాం.. అమలుచేయడంలో కొంత ఆలస్యం కావచ్చు కానీ మీకు తప్పక న్యాయం చేస్తాం.. నా రాజకీయ ప్రస్థానంలో మాదిగ సామాజిక వర్గం పాత్ర ఎంతో ఉంది.. ఈ ప్రభుత్వంలో మీకు న్యాయం చేసే బాధ్యత నాది’ అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## పేదింటి యువతీ వివాహానికి ఆర్ధిక సహాయం.



తొలి అడుగు ప్రతినిధి, రాజన్న సిరిసిల్లా, డిసెంబర్ 14 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లె గ్రామంలో పేద కుటుంబం పున్ని కొమురయ్య – రేణుక దంపతుల కూతురు రమ్య (మమత) – కుమారస్వామి వివాహనికి 10000 విలువ గల టేకు మంచాలు బి. టి. ఆర్. పౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం తిరుపతిరెడ్డి. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు సహాయాలు అందిస్తూనే వుంటామన్నారు. గ్రామాలలో యువకులు , సేవా ప్రతినిధులు సమాచారమాందించలన్నారు. ఈ సహాయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు పున్ని లింగం, అనగోని యాదగిరి గౌడ్ అనగోని అవినాష్, రేపాక కనుకయ్య, పున్ని రాజు, మేక శ్రీనివాస్, అంతగిరి అనిల్, గజ్జల శ్రీనివాస్, బత్తిని రాజలింగం గౌడ్, బొంగొని శ్రీనివాస్, రమేష్, మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.

## నిరుపేద కుటుంబానికి అప్పన్న హస్తం అందించిన కొలుముల దామోదర్ యాదవ్



తొలి అడుగు, పెద్దపెల్లి జిల్లా ధర్మారం, డిసెంబర్ 14 : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కానంపల్లి గ్రామ రజక కమ్యూనిటీ నిరుపేద కుటుంబానికి చెందిన మహారాజు సౌమ్యకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు తేది గత నెల 15న శుక్రవారం రోజున ఇల్లు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబానికి తినడానికి కూడా తిండి లేక ఇబ్బంది పడుతున్న సమయంలో గ్రామ నాయకులు కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా విషయం వివరించగా వెంటనే స్పందించి శనివారం తాత్కాలికంగా 5000 ఐదువేల రూపాయలను పంపించారు. ఆ రూపాయలను కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు, రజక సంఘం మండల అధ్యక్షులు గుడి కందుల ఎల్లయ్య, అందజేశారు. ఈ కార్యక్రమంలో కంసాని ఎల్లయ్య, సంపత్, రాపల్లి సుజాత, ప్రతిభ బేగం, సురేష్, అజేయ్, పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎంతో దయ హృదయంతో ఎక్కడో విదేశాల్లో ఉంటూ మా కుటుంబానికి స్పందించి ఆర్థిక సహాయం పంపినందుకు కొలుముల దామోదర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన సీనియర్ కార్యకర్తకు పదవి అందని ద్రాక్షేనా?







తొలి అడుగు, కరీంనగర్, డిసెంబర్ 14 : కరీంనగర్ జిల్లా, ఇల్లంతకుంట మండలం, పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన ఒక దళిత కుటుంబంలో పుట్టి,విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ పై ఉన్న ఇష్టంతో యువజన నాయకుడిగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి ఒకప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పాదయాత్ర సైతం చేసిన నాయకుడు పసుల వెంకటి. ఒకానొక సమయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేరెళ్ల నియోజకవర్గం నుండి2004 లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టిక్కెట్ ఆశించిన సందర్భంలో కొన్ని పరిణామాల మధ్య తనకు టిక్కెట్ రాలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా తనదైన శైలిలో పార్టీకి సేవలు అందించి పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత అప్పటి నేరెళ్ల ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య ఆధ్వర్యంలో నర్మాల నుండి హైదరాబాద్ సచివాలయం వరకు పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. అప్పటి మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ హయాంలో ఆయనతో కలిసి పనిచేయడం జరిగినది.

అంతేకాకుండా ఆ సమయంలో అనేక ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహనా కల్పించి ప్రజల్లోనికి తీసుకుపోవడం జరిగింది . ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి పిరికెడు మంది కార్యకర్తలు ఉన్నప్పటికీ, ఎక్కడ కూడా తమ ఆత్మ స్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా నిలబడి అనేక ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు తెలుపుతూ ముందుకు సాగుతూ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించినాడు. ఈ క్రమంలో 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎక్కడ కూడా వెనుకడుగు వేసి భయపడిన సందర్భాలు లేకుండా, పార్టీలో తక్కువ మంది కార్యకర్తలు ఉన్నా కూడా హుందాగా ఉంటూ, అప్పటి స్థానిక ఎమ్మెల్యేను కూడా ఎదిరించి పోరాడిన నాయకుడు పసుల వెంకటి. ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్ల జిల్లాలో చేపట్టిన పాదయాత్రలో కూడా పాల్గొని ఆయనకు సహకరించడం జరిగినది. ప్రస్తుత ముఖ్యమంత్రి గారి పాదయాత్రలో కూడా పాల్గొనడం జరిగింది. అంతేకాకుండా వేములవాడ కమాన్ వద్ద ముంపు గ్రామాల ధర్నాకు వెళ్లినప్పుడు పోలీసులతో లాఠీ దెబ్బలు తినడమే కాకుండా, పోలీసులు తమను డీసీఎం వ్యాన్ లో విసిరి వేయడం జరిగినది. అప్పుడు కూడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండి పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీ తమ జీవితం, తన ఊపిరిగా భావించి మళ్లీ అధికారం కోసం పాదయాత్ర మొదలుపెట్టిన రాహుల్ గాంధీతో కూడా పాదయాత్ర చేసిన ఘనత పసుల వె%శీ%కటిది . తనపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 24 కేసులు నమోదు కావడం జరిగినది. ప్రస్తుత నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,డిసిసి అధ్యక్షులుగా పనిచేసినన్ని రోజులు తమ వెంట నడిచి ఇటు కాంగ్రెస్ పార్టీ, అటు కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఒకానొక సందర్భంలో తాను కేసుల పాలు ,జైలు పాలు ఐన సందర్భాలు కూడా ఉన్నాయి. కావున ఒక నిక్కర్సైన కాంగ్రెస్ కార్యకర్తగా పని చేసిన నాయకుడిని అధిష్టానం గుర్తించకపోవడం చాలా బాధాకరం. అగ్రవర్ణ కులాలకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. చిన్న చితక కులాలపై తక్కువ ప్రాధాన్యత చూపించడానికి కారణం ఏమిటీ?, అగ్రవర్ణ కులాలకు చెందిన వారే నాయకులుగా చెలామణి అవుతూ వారే ఎదగాల?. చిన్న కులాల వారు నిత్యం జండా మోసే బానిసలుగానే ఉండాలా?.వీరు ఉన్నత పదవులు పొందుతూ, ఎందుకు నాయకులుగా ఎదగకూడదు?.పార్టీలోని ప్రతి చిన్న కులానికి చెందిన కార్యకర్తలది ఇదే ఆవేదన.! కావున అగ్రవర్ణ కులాలకు పెద్ద పీట వేసి వారికి ప్రాధాన్యత ఇచ్చి తక్కువ కులాల వారిని పట్టించుకోక పోవడం వలన తగిన మూల్యమే చెల్లించుకున్నది. కావున ఆ ప్రభుత్వం చేసిన పొరపాటు ఈ ప్రభుత్వంలో జరగకుండా చూసి అట్టడుగు వర్గాల నాయకులను, కార్యకర్తలను గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి నామినేటెడ్ పదవులతో పాటు వివిధ పదవులను ఇచ్చి వారికి అండగా నిలబడాలి.

## పర్యావరణ పరిరక్షణలో మేము సైతం

- గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో అయ్యప్ప భక్తులు
- మైసిగండి శివాలయం, రామాలయం ఆవరణలో మొక్కలు నాటిన అయ్యప్ప భక్తులు



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 14 : కడ్తల్ మండల కేంద్రంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు కడ్తాల్ పట్టణ అయ్యప్ప భక్తులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ రోజు మైసిగండి శివాలయం,రామాలయం దేవాలయ ఆవరణలో భీముడు గురుస్వామి, అయ్యప్ప భక్తులు, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ఎన్ రెడ్డి),మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ లతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో అయ్యప్ప భక్తులు భాగస్వాములు అయినందుకు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఇరుముడి,పడిపూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందుండే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని భీముడు గురుస్వామి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూనాద్,మాజీ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, రామచంద్రయ్య,భక్తులు వెంకటేష్,మహేష్,శ్రీను, నాగార్జున మరియు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో ఈరుముళ్ళ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

తొలి అడుగు, జీలుగుమిల్లి డిసెంబర్ 14: జీలుగుమిల్లి లో అంజనేయ స్వామి ఇరుముళ్ళ కార్యక్రమం లో శ్రీ రామచంద్ర జయం అంజనేయ స్వామి వారికి అంజనేయ స్వామి వారి ఆలయంలో ఇరుముళ్ళ కార్యక్రమం జరుగుతున్న ఈ శుభ సమయంలో, అంజనేయ స్వామి వారికి కోటి కోటి దీపారాధనలు. అంజనేయ స్వామి వారు మనందరినీ ఆశీర్వదించాలని భక్తుల కోరికలు తీర్చి, వారి జీవితాలను సుఖంగా చేయాలని శ్రీ రామచంద్రుని అనుగ్రహంతో, అంజనేయ స్వామి వారు ఎల్లవేళలా మనతో ఉండాలి. ఆంజనేయ స్వామి వారి ఆలయం ఎల్లవేళలా కళకళలాడుతూ ఉండాలి. భక్తులు అందరూ ఆరోగ్యంగా, సుఖంగా ఉండాలి.అంజనేయ స్వామి వారి కృపతో, మన దేశం సుఖశాంతిలతో నిండి ఉండాలి. శ్రీ రామచంద్ర జయం జై హనుమాన్ నమో అంజనేయ అంటూ ఈ రుముళ్ళ కార్యక్రమం చేశారు. ఈరుముళ్ళ కార్యక్రమం నుంచి 40 మంది స్వాములు జంగారెడ్డిగూడెం రోడ్ మార్గమున నడు చుకుంటూ మద్ధి దగ్గరికి చేరుకునీ ఈరుముళ్ళు ముగించుకొని తిరిగి వస్తారు. ఈ కార్యక్రమం లో స్వాములు భక్తులు పాల్గొన్నారు.




## పోలవరం ఎంఎల్ఏ ని కలిసిన సీతారామాంజనేయచౌదరి



తొలి అడుగు, జీలుగుమిల్లి డిసెంబర్ 14: ఏలూరు జిల్లా: జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు లో పోలవరం ఎమ్మెల్యేని మర్యాదపూర్వం కలిసిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి. చలో విజయవాడ హైందవ శంఖారావం బహిరంగ సభ ఆహ్వానం కొరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ( తపన ఫౌండేషన్) పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ ,గిరిజన మోర్చా అధ్యక్షులు వంకా కాంచనమాల , విశ్వహింద్ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ , పోలవరం బీజేపీ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ ,జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ , జీలుగుమిల్లి బిజెపి మండల అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్,గుడ్ల రాంబాబు, నాలిశ్రీను,డి. మధు,మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల కామన్ డైట్ లో ఆహారభద్రత పాటించాలి

**– మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ ఎన్ రెడ్డి), కడ్తాల్ గిరిజన వసతి గృహానికి 10,000/- ఆర్థిక సహాయం**




తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 14 :కడ్తల్ మండల పరిధిలో విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి,ఉన్నతమైన స్థానాలలో నిలబెట్టడానికి ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఎల్ఎన్ రెడ్డి) అన్నారు. శనివారం కడ్తాల్ గిరిజన బాలుర ఆశ్రమ వసతి గృహంలో ఏర్పాటు చేసిన కామన్ డైట్ కార్యక్రమంలో పాల్గొని అధ్యపకులకు పలు సూచనలు చేశారు.కామన్ డైట్ ద్వారా విద్యార్థులకు భోజన ఏర్పాటులో సమయపాలన పాటించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు, అనేక సౌకర్యాలు కల్పించారని అన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నారని వారందరికీ రాజకీయాల కతీతంగా అందరం నమ్మకం, ఆత్మవిశ్వాసం కలిగించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పరేడ్ బ్యాండ్ కొనుగోలు నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభ్యాసం మరియు వసతుల ఏర్పాటులో రాజకీయాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతానరసింహ, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ రెడ్డి,చేగురి వెంకటేష్ నాయకులు బిక్యానాయక్, బిచ్యా నాయక్, మల్లేష్ గౌడ్, యాదయ్య గౌడ్, గురిగళ్ళ రామచంద్రయ్య, ఎంపీడీవో సుజాత,మండల వ్యవసాయ అధికారిని శ్రీలత,హాస్టల్ వార్డెన్ రాములు, అధ్యాపకులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రామంచ గ్రామంలో వైద్య శిబిరం



తొలి అడుగు, చిన్నకోడూరు, డిసెంబర్ 14 : శనివారం సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని రామంచ గ్రామంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించడం జరిగింది.లి ఈ సందర్భంగా సురభీ హాస్పిటల్ పీఆర్వో పరుశరాములు మాట్లాడుతూ... సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా అందిస్తున్నటువంటి కంటి శిబిరం సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే హాస్పిటల్లో గల వైద్య సేవలను కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామంచ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీకాంత్ యాదవ్ గ్రామ పెద్దలు స్వామి మరియు సురభి హాస్పిటల్ మేనేజ్మెంట్ వెంకటేశ్వర రావు , మరియు మర్కెటింగ్ బృందం పాల్గొన్నారు. ఈ కంటి శిబిరం లో గ్రామ ప్రజలు సుమారు 250 పై చిలుకు ప్రజలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటి పరీక్షలు,మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని హాస్పిటల్ కి రెఫెర్ చేసి ఆపరేషన్లు చేయడం జరుగును కంటి సంబంధిత వైద్య నిపుణులు నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# లబ్ధిదారురాలికి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేత .



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 14 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన సిహెచ్ ప్రభావతి కు సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.24,500/- రూపాయల చెక్కులను అందించారు.ఈ సందర్భంగా యాటగీత మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పేదా ప్రజల ఆరోగ్యాల బాగుకోసం ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎం అంజయ్య గుప్తా ,సి వెంకట్ రెడ్డి ,ఎండి అజీమ్ ,మాజీ ఎంపీటీసీ లు టి వెంకటయ్య ముదిరాజ్, ఎం అంబాజీ, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఏ వెంకటరెడ్డి ,పి అశోక్ బాబు, కాకి కృష్ణ ,ఎం ఏ అజీజ్,, కృష్ణారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాహనాన్ని ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 14 : కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండ గ్రామపంచాయతీకి చెందిన బానావత్ జగన్ ఇటీవల కొనుగోలు చేసిన మహేంద్ర వాహనాన్ని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ నూతన వాహన కొనుగోలుదారు జగన్ ను పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు నాయకులు భీమన్ శ్రీను రాజు జగన్ వినోద్ రమేష్ సక్రు జె డి ఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ జగన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డైట్ మెనూ ను ఆవిష్కరించిన ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీత నరసింహ



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 14 : తలకొండపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి ఎస్సి హాస్టల్ లో డైట్ మెనూను ప్రారంభించారు. ఇప్పటికే అధికారిక కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ, భోజనానికి ప్రత్యేక డైట్ మెనూ ప్రకటించారు. ఈ తలకొండపల్లి మండల కేంద్రంలో ఎస్సి హాస్టల్ లో నూతన డైట్ మెనూను ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎల్ . సంగీత, శ్రీనివాస్ యాదవ్ దంపతుల కు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు:



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 14 : తలకొండపల్లి మండల కేంద్రంలో పెళ్లిరోజు సందర్భంగా వేదాద్రి శ్రీలక్ష్మీనరసింహ గుట్టపై శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మాజీ మిషన్ భగీరథ వైస్ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్,నాయకులు మాజీ జడ్పీ సభ్యులు పత్యనాయక్,మూజీబూర్ రహేమాన్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కూన రవి,వివిధ గ్రామాల సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు, నాయకులు,యువకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు తీపి కబురు.. వచ్చే నెల నుంచి తాకట్టు లేకుండా రూ.2లక్షల లోన్ మంజూరు..!

తొలిఅడుగు, డెస్క్ : అన్నదాతలకు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) శుభవార్త చెప్పింది. ఎటువంటి ఆస్తుల తాకట్టు లేకుండా తీసుకునే రుణ పరిమితిని రూ.2 లక్షలకు పెంచేసింది. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి తాకట్టు లేకుండా రూ.2 లక్షల వరకూ పంట రుణం తీసుకోవచ్చు. చిన్న, సన్నకారు రైతులకు పంటల సాగు వ్యయం భారం కాకుండా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. రోజురోజుకు ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, ఖర్చులు పెరగడంతో రైతులకు రుణ పరపతి సౌకర్యం మెరుగు పర్చాల్సిన అవసరం ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ తెలిపింది. తాజా నిర్ణయం వల్ల 86 శాతం మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొంది. తాజా నిర్ణయం మేరకు బ్యాంకులు పంట రుణాలపై కొత్త మార్గదర్శకాలు జారీ చేయడంతోపాటు అన్నదాతల్లో అవగాహన కల్పించాలని ఆర్బీఐ ఆదేశించింది. తాజాగా కేంద్రీయ బ్యాంకు నిర్ణయం వల్ల కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) ద్వారా రుణ సౌకర్యం తేలిక కావడంతోపాటు గవర్నమెంట్ మోడిఫైడ్ ఇంటరెస్ట్ సబ్వెన్షన్ స్కీమ్ కింద సరసమైన వడ్డీరేట్లపై రూ.3-4 లక్షల వరకూ రుణం పొందొచ్చు. 2004లో ఎటువంటి తాకట్టు లేకుండా రూ.10 వేల రుణం మాత్రమే తీసుకునే వెసులుబాటు ఉంది. కానీ, క్రమంగా ఆర్బీఐ ఈ పరిమితి పెంచుతూ వస్తోంది. కింది స్థాయిలో బ్యాంకులు మాత్రం తాకట్టు లేకుండా రుణాలు మంజూరు చేయడం లేదు. దీనివల్ల పంటల సాగు కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి చిక్కుల్లో పడుతున్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంక్షేమ హాస్టల్లపై బిఆర్ఎస్ అసత్య ఆరోపణలు మానుకోవాలి




తొలి అడుగు, సిద్ధిపేట జిల్లా, డిసెంబర్ 14 సిద్ధిపేట నియోజవర్గం: సంక్షేమ హాస్టల్లపై బిఆర్ఎస్ లేనిపోని అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. శనివారం సిద్ధిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్ పల్లి గ్రామంలో ఉన్న గురుకుల రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించి అక్కడ ఉన్న విద్యార్థులతో కలిసి ఆప్యాయంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులతో కలిసి క్లాస్ రూమ్ లను ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజన వసతులు,కిచెన్ రూమ్ లను సందర్శించి అక్కడ ఉన్న వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ గురుకుల హాస్టల్లలో విద్యార్థులు తమ ఇళ్లలో ఉన్నట్టుగానే హాస్టల్లో ఉంటున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. అధికారం కోల్పోగానే టిఆర్ఎస్ నాయకులు తెల్లవారింది మొదలు రాత్రి వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి హాస్టల్ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కొసం డైట్ చార్జీలు కాస్మెటిక్ చార్జీలు పెంచిన ఘనత మా రేవంత్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రేవంత్ అన్న ప్రభుత్వం 40 % డైట్ చార్జీలు పెంచిందని మరియు కాస్పెటిక్ చార్జీలు 200 శాతం పెంచిందని సంవత్సర%శీ% కు 470 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా భరిస్తుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్ బాగుకోసం రేవంత్ అన్న ప్రభుత్వం కృషి చేస్తాందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అనుకున్న ఉన్నత శిఖరాలకు ఎదిగి కుటుంబానికి ఆర్థికంగా నిలబడాలని తెలిపారు. గత ప్రభుత్వం లాగా హాస్టల్ విద్యార్థులను పట్టించుకోకుండా ఉండబోమని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. ఈరోజు నుండి విద్యార్థులకు అందుబాటులోకి రానున్న డైట్ మెనూ అర్బన్ ఎమ్మార్వో సలీం గారితో కలిసి ప్రారంభించారు. తర్వాత హరికృష్ణ ని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృంద%శీ% ఘనంగా సన్మానించారు. సమావేశం లో ప్రిన్సిపాల్ విష్ణు వర్ధన్ రెడ్డి. %వీ=ా%, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలీముద్దీన్, బొమ్మల యాదగిరి, గోపి కృష్ణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు,రూరల్ అధ్యక్షులు గురం అంజి రెడ్డి అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి, సత్యనారాయన కర్ణాకర్, బాబీష్ ,అజమాత్ వనజ, కవిత అధ్యాపాకులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# హాస్టల్లో కొత్త డైట్ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమం ప్రారంభించిన అదనపు కలెక్టర్




తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా చేపట్టిన గురుకుల విద్యాలయాలు మరియు సంక్షేమ హాస్టల్లో కొత్త డైట్ ఇంప్లిమెంటేషన్/కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభహొత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో గల మహాత్మా జ్యోతిబా పూలే బిసి బాలికల గురుకుల విద్యాలయంను సందర్శించి విద్యాలయంలో పరిసరాలు, తరగతి గదులు, డార్మెంటరీ, కిచెన్ మరియు డైనింగ్ హాల్ ను సందర్శించి పరిశు భ్రతను, పరిశీలించారు. కొత్త మెనూ చార్ట్ ను ప్రారంభించి విద్యార్థులకు భోజనం వడ్డించారు.మరియు వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా డైట్ మెనూ బుక్ ను ఆవిష్కరించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త డైట్ మెనూ గురించి వివరించారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14 : గజ్వేల్ పట్టణం దొంతుల ప్రసాద్ ఫంక్షన్ హాల్ లో రాయపోల్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చిన్నోళ్ల సందీప్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరియు వారితోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య యాదవ్,మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్, పడాల రాములు, అక్కం స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు విజయ్ రెడ్డి (అమర్), గాంధారి నరేందర్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కిష్టయ్య, దుర్గాప్రసాద్, మహేష్ యాదవ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మా నాన్న నిర్మించాడు నేను పునర్నిర్మాణం చేస్తా

**- దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి**




తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14 : విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని మహాత్మా జ్యోతిరావు భాపులే బీసీ (బాలుర) గురుకుల పాఠశాలలో కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చూస్తుంటే ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ లో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని నమ్మకం,ఆత్మవిశ్వాసం కలిగిందన్నారు.కొన్నేళ్లుగా ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు టాలెంట్ ఎక్కువని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తక్కువ అనే అపోహ బలంగా నాటుకుపోయిందని అలాంటి అపోహలను తొలగించాలని ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకున్న వారు ఎంతో మంది ఐఎఎస్, ఐపీఎస్ లుగా ఎంపికయ్యారని రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకున్న వాళ్లు ఎంతో మంది గొప్పగా రాణించారన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని డైట్, కాస్మోటిక్,మౌలిక వసతులకు గత ప్రభుత్వం సరైన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వం అని నిరూపించేందుకు సింగిల్ స్ట్రోక్ లో డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామన్నారు పెరిగిన ధరలు,విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డైట్ చార్జీలు 40శాతం,కాస్మోటిక్ 200 శాతం పెంచామని దేశ చరిత్రలో ఒకేసారి ఇంత మొత్తం పెంచడం ఎక్కడా జరగలేదన్నారు. ప్రయివేట్ స్కూల్స్ లో చదువు చెప్పేవారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కంటే ఎక్కువ అర్హత ఉందా?మల్టీ టాలెంటెడ్ స్టూడెంట్స్ ను మనం ఎందుకు తయారు చేయలేకపోతున్నాం.?ఎందుకు మనం ఆ ఆలోచ ఆ చేయకూడదు ఇది మన బాధ్యత కాదా అన్నారు.సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ల లాంటివి విద్యార్థుల కోసం పెట్టేది ఖర్చు కాదు అది వారి భవిష్యత్ కు పెట్టుబడి కాదన్నారు.శ్రీమంతుడుకి ,పేదవాడికి వారి పిల్లల పట్ల ఒకే రకమైన ప్రేమ ఉంటుంది మనల్ని నమ్మి వాళ్లు హాస్టల్లకు పంపితే మనం ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు.

విద్యార్థులలో ఉన్న ఇతర టాలెంట్ ను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని వారికి కావాల్సిన శిక్షణ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ రావు,మండల విద్యాధికారి కనకరాజు,ఏపీఎం యాదగిరి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**– కలెక్టర్ మను చౌదరి**





తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గురుకుల విద్యాలయాలు మరియు సంక్షేమ హాస్టల్లలో కొత్త డైట్ ఇంప్లిమెంటేషన్/కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి మిరుదొడ్డి మండలం అల్వాల్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని సందర్శించి గురుకుల విద్యాలయంలో పరిసరాలు, తరగతి గదులు, డార్మెంటరీ, కిచెన్ మరియు డైనింగ్ హాల్ ను సందర్శించి పరిశుభ్రతను, వంట సామాగ్రిని పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీని పరిశీలించి కంప్యూటర్ ల్యాబ్ ను ఉపయోగించి కంప్యూటర్ లో బేసిక్ పరిజ్ఞానంను అందించాలని, లైబ్రరీలో గొప్ప వ్యక్తుల బయోగ్రఫీబుక్స్ ను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.అనంతరం కొత్త డైట్ మెనూ చార్ట్ ను ప్రారంభించారు.

ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళలో నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలు 40%, కాస్మోటిక్ చార్జీలు 200 % పెంచడం జరిగిందని అన్నారు. కొత్త డైట్ ప్రకారం రోజు వారిగా మెనూ రూపొందించడం జరిగిందని దీని ప్రకారం ఉదయం స్నాక్స్, బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్,సాయంత్రం స్నాక్స్, రాత్రి డిన్నర్ ను మెనూ ప్రకారం మాంసాహారంను నిర్ణీత రోజులలో పరిశుభ్రంగా వండి విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. దీని పర్యవేక్షణ కొరకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని వేయడం జరిగిందని ఆ కమిటితో పాటు మండల ప్రత్యేక అధికారులు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తారని అన్నారు. విద్యార్థులు మరియు పేరెంట్ కమిటీలతో సమస్యల పై చేర్చించి నివేదికలిస్తారన్నారు. 20 ఎకరాల్లో ఎంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సీ స్కూల్ ను కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామంలో నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్ని నియోజకవర్గంలలో వాటి ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా జిల్లాలో 30 కోట్లు మంజూరై పనులు పూర్తై నాయని ప్రభుత్వం ఆశించినట్లుగా విద్యార్థులు రీజల్ట్ తీసుకురావాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇష్టమైన కో కరిక్యులర్ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ కెరియర్ రిలేటెడ్ అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంతమంది పేపర్ చదువుతున్నారని విద్యార్థులను ప్రశ్నించి పేపర్ రీడింగ్ తప్పక చేయాలని అన్నారు. నేను సివిల్స్ ప్రిపేర్ అయ్యాటప్పుడు రోజు 1 గంట వరకు న్యూస్ పేపర్ చదివే వాన్నిని దాంతో అన్ని రకాల అంశాలపై పూర్తిగా అవగాహన వచ్చిందని అన్నారు. ప్రతిరోజూ కనీసం 15 నిముషాలు న్యూస్ పేపర్ చదువలని,

భాషా నైపుణ్యం చాలా ముఖ్యమని ఏ భాషను అభ్యచించిన భావవ్యక్తికరణ స్పష్టంగా ఉండాలన్నారు. ఏ పనినైనా కాన్ఫిడెన్స్ గా చేయ్యాలని డా. బిఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోని ఎన్ని ఇబ్బందులున్న కష్టపడి చదివి విజయం సాదించాలన్నారు. గురుకులం క్యాంపస్ లో అవుసరమైన కాంపౌండ్ వాల్ రిపేర్, టాయిలెట్స్ రిపేర్, డోర్స్, వినోడ్స్, డైనింగ్ హల్ లో బెంచులు ఏర్పాటుకు నిధులు సాంక్షన్ చేస్తా నన్నారు. సమస్యలు మేము తీరుస్తాము మీరు మంచిగా చదివి ఉన్నంతంగా ఎదిగి మీ పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని చూసించారు. ఈ సందర్బంగా యోగ చేసిన మరియు పాటలు పాడిన విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసే దిశగా అధికార యంత్రాంగం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో గురుకులాల సందర్శన చేపట్టారన్నారు. నేను ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గా రాష్ట్ర వ్యాప్తంగా 25 గురుకులాలను సందర్చించి రిపోర్ట్ ను ప్రభుత్వానికి అందించామని అన్నారు.డైట్ ఛార్జిల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యవంతమైన ఆహారం అందుతుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా అవుసమున్న పాఠశాలలలో అభివృద్ధి జరిగిందన్నారు. యోగ మానసిక, శరీరక ఆరోగ్యానికి చాలా ముఖ్యమని విద్యార్థులు అందరు యోగభ్యసనంను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు మీ పిల్లల విద్య పై ప్రిన్సిపాల్ తో తరుచు చర్చించాలన్నారు. ఆల్వాల్ గురుకుల పాఠశాలలో ఉన్న చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి గురుకుల సంస్థ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లుతానని, విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ, గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ రఘునందన్ రావు, మిరుదొడ్డి తహసీల్దార్,, ఎంపిడిఓ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గం రాజమార్గం

**– పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14 : జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం (5122) కేసులు పరిష్కరించబడినాయి. జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు (499),డ్రంక్ అండ్ డ్రైవ్, ఎం వి యాక్ట్ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు (2940). ఈపెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన మరియు తదితర పెట్టి కేసులు (1683).మొత్తం కేసులు (5122) పరిష్కరించబడినాయిలి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయి తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి రాష్ట్రంలో పదవ స్థానంలో నిలిచినందుకు జిల్లా పోలీస్ అధికారులను సిబ్బందిని కమిషనర్ మేడమ్ గారు అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన ఇన్స్పెక్టర్ కమలాకర్, త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి.

**– సంక్షేమ హాస్టల్లో ఎలాంటి సమస్యలు లేవు – బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు, విద్యార్థులు నమ్మొద్దు**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14 : హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని విద్యార్థులు మాత్రం చదువుపై దృష్టి సారించి ఉన్నతంగా రాణించాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు 14వ వార్డ్ లో బీసీ సంక్షేమ హాస్టల్ ను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు అందుతున్న భోజన వసతులు తదితర వాటిని పరిశీలించారు. ఈరోజు నుండి అమలవుతున్న కొత్త డైట్ మెనూ ను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆలకుంట ఈసారి మహేందర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంతో పోల్చితే సంక్షేమ హాస్టల్లో ఎలాంటి సమస్యలు లేవని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని సమకూర్చుతున్నారని విద్యార్థులు ఎలాంటి అపోహ పెట్టుకోవద్దని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని వారి మాటలను ఎవరు పట్టించుకోవద్దని అన్నారు. బియ్యం సరిగా ఉడకటం లేదని విద్యార్థులు తన దృష్టికి తీసుకువచ్చారని వెంటనే మంచి బియ్యం అందించేలా రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే బియ్యం అందజేస్తామని అన్నారు. ఈరోజు నుండి కాస్మోటిక్ చార్జీలు పెరుగుతున్నాయని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో 3 తరగతి నుంచి 7 తరగతి వరకు 950 రూపాయలు చెల్లించే వారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1330 రూపాయలు చెల్లించనునుందని అలాగే గత ప్రభుత్వంలో 8 తరగతి నుంచి 10 తరగతి వరకు 1100 రూపాయలు చెల్లించే వారిని కాంగ్రెస్ వచ్చాక 1540 రూపాయలుఇంటర్మీడియట్ నుండి డిగ్రీ వరకు గత ప్రభుత్వం 1500 రూపాయలు చెల్లించగా కాంగ్రెస్ ప్రభుత్వం 2100 రూపాయలు చెల్లిస్తుందని అన్నారు. పెరిగిన కాస్మోటిక్ చార్జీలు త్వరలోనే విద్యార్థులకు అందేలా చూస్తామని అన్నారు.10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కు ఏమి ఏం చేయాలో తోచలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేరుస్తుండడంతో అధికారం కోసం నాన పాట్లు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని నేటి విద్యార్థులు రేపటి మన భవిష్యత్ ఆస్తి అని దానిని మరింత మెరుగుపరుచుకోవడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పేట శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు, యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, దళిత పర్య రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సంపతి ,సందీప్, అనిల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపి కుటుంబాలకు దూరం కావొద్దు

– ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్

తొలి అడుగు, సిద్ధిపేట జిల్లా, డిసెంబర్ 14 : సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 21 మందికి ? 17,500/- వేల రూపాయల జరిమానా సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 21 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 21 మందికి ? 17,500/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు




పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు




తొలి అడుగు పరవాడ డిసెంబర్ 14 : పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లులు మరియు జాలారిపేట స్కూల్ లో ప్రహరీ గోడ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ముత్యాలమ్మపాలెం సర్పంచ్ ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు మాట్లాడుతూ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పందించి అడిగిన వెంటనే పంచాయతీ కి నిధులను మంజూరు చేసినందుకు రమేష్ బాబు నాయకత్వం లో ముత్యాలమ్మపాలెం లో 10 సిమెంటు రోడ్లులు ,జాలారిపేట స్కూల్ లో ప్రహరీ గోడ అభివృద్ధి పనులు మంజూరు చేసినందుకు గాను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కి గ్రామ పంచాయతీ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిటీసి అర్జిల్లి దేవిరవి,మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన ,మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు , సూరాడ ముత్యాలరావు,1 వ వార్డు మెంబరు ఒలిశెట్టి పోల్లమ్మ, గ్రామ నాయకులు ఒలిశెట్టి అప్పలరాజు ,కణితి చినసోమేష్, కంబాల గురువోజీ ,ఒలిశెట్టి జోగిరాజు ,ఒలిశెట్టి ప్రసాద్ ,మరియు సచివాలయం సిబ్బంది ,దిలీప్ , మహిళలు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహంకాళి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 14 : అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని బేగంపేట గ్రామంలో మహంకాళి దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అమ్మవారు దర్శించుకుని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు విజయ్ రెడ్డి (అమర్), సోలిపేట ప్రసాద్ రెడ్డి, బేగంపేట తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్,ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉద్దమారి సతీష్,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ కడవెరుగు రమేష్,మాజీ ఉపసర్పంచ్ కడవెరుగు జగన్, కడవెరుగు రవీందర్, కడవెరుగు స్వామి, పోతారం ముత్యాలు, పోతారం కరుణాకర్, మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, పంజా మహేందర్, ఉద్ధమారి రవి, ఉద్ధమారి మహేందర్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన సాగునీటి ఎన్నిక ప్రక్రియ




తొలి అడుగు, జంగారెడ్డిగూడెం డిసెంబర్ 14: చింతలపూడి నియోజకవర్గంలో జంగారెడ్డిగూడెం మండలంలో ఉదయం నుంచి మొదలైన నీటి సంఘ ఎన్నికల ప్రక్రియ, ఇప్పటివరకు నియోజకవర్గంలోని కొన్నిచోట్ల నీటి సంఘం ఎన్నికలకు పోటీకి రాని వైసీపీ అభ్యర్థులు కొన్నిసార్లు కూటమి తరపున అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకునే ఛాన్స్, జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం దేవులపల్లి పొట్లగట్ల గూడెం గ్రామానికి చెందిన సాగునీటి 99వ ఎన్నికను లకవర హైస్కూల్లో ఎన్నికల అధికారి ఐసిడిఎస్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు మూడు గ్రామాలకు 12 మంది కూటమి పార్టీకి చెందిన సభ్యులు నామినేషన్ వేయగా ఇతరులు ఎవరూ సాగునీటి ఎన్నికకు పోటీ రాకపోవడంతో 12 మంది సభ్యులు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు.నీటి సంఘం ఎన్నికకు ఎన్నికైనసభ్యులుచింతలపూడి శాసనసభ్యులకుఏలూరు పార్లమెంటు ఎంపీ కి జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఒకటో తేదీ నాడే ఉద్యోగులకు జీతాలు అంటూ గప్పాలు కొట్టిన రేవంత్ రెడ్డి

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబరు 14 : ఒకటో తేదీ నాడే ఉద్యోగులకు జీతాలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఇంకా ఒకటో తారీకు రాలేదని గాటు వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చేతకాని హామీలు ఇచ్చి ప్రజలు నెత్తిపై కూర్చొని ప్రజలను ఉద్యోగులను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు .ఈనెల 14వ తేదీ వచ్చినా 39,568 మంది అంగన్వాడీ టీచర్లలు, ఆయాలు జీతాలు రాక ఆవేదన చెందుతున్న పరిస్థితి. 10 నెలలుగా అంగన్వాడి కేంద్రాలకు అద్దెలు కూడా చెల్లించని దుస్థితి. ఏడాది కాంగ్రెస్ పాలనలో మీరు సాధించిన ఘనత ఇది. విశ్రాంత ఉపాధ్యాయులను, ఉద్యోగులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నావు. హైకోర్టు ఉత్తర్వులు ఉంటే తప్ప హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని, వారి కుటుంబాలను క్షోభకు గురి చేస్తున్నావు.అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇలా లక్షల మంది సకాలంలో జీతాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తున్న డబ్బా



ప్రచారాన్ని ఇకనైనా ఆపండి. ఉద్యోగులందరికీ సకాలంలో జీతాలు చెల్లించి మాట నిలుపుకోండి

## అమనగల్ మున్సిపాలిటీలో 199 బూత్ కమిటీ నియామకం :నియామక పత్రం అందిస్తున్న కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్

తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 14 : ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు చంద్రయన్ పల్లి తాండ 199 బూత్ కమిటీ అధ్యక్షుడిగా జటావత్ శ్రీకాంత్ ను తండా వాసులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి శక్తి కేంద్రం ఇంచార్జ్, 15వ వార్డ్ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిజేపి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ వైఫల్యాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్, కృష్ణ నాయక్ తాండ నాయకులు లస్కర్, గోపాల్, లక్ష్మణ్, రాములు, సోమ్లా, లక్య, సజ్యా, దేవ్ సింగ్, రమేష్, రాజు,పాల్గొన్నారు.



## ఆమనగల్లు మున్సిపాలిటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోండి.



తొలి అడుగు, అమనగల్, డిసెంబర్ 14 : హైదరాబాద్–శ్రీశైలం రహదారిపై నిన్న రాత్రి వేళ రెండు కార్లు ఢీకొన్న ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి నిరంతరం రద్దీగా ఉండే ఎన్‌హెచ్– 765 పై ఆమనగల్లు మున్సిపాలిటీ చౌరస్తా లో బారికేడ్‌లను ఏర్పాటు చేయండి. 1, ప్రభుత్వ ఆసుపత్రి2, పోస్ట్ ఆఫీసు 3, ప్రధాన కూడలి చౌరస్తా 4, మార్కెట్ యార్డ్ ప్రమాదాలను తగ్గించేందుకు బారికేడ్లను అధికారులు ఏర్పాటు చేయండి. గతంలో ప్రధాన కూడలిలో బారికేడ్‌లు ఉండే, వాటిని తొలిగించడం జరిగింది.

వాహనాల వేగాన్ని తగ్గించడానికి మరియు రద్దీగా ఉండే ఆ రహదారిని దాటుతున్న వారి ప్రాణాలను కాపాడటానికి బారికేడ్‌లను ఏర్పాటు చేయాలని ఆమనగల్లు పట్టణ ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## పాలమాకుల ఎస్సీ సంక్షేమ హాస్టల్లో కొత్త డైట్ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమం



తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 14 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ హాస్టల్లో కొత్త డైట్ ఇంప్లిమెంటేషన్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాలమాకుల ఎస్సీ సంక్షేమ హాస్టల్లో డిపిఓ దేవకి దేవి మరియు ఎమ్మార్వో సరిత ఎంపీడీవో లక్ష్మప్ప సందర్శించి పెరిగిన కొత్త డైట్ మెనూ ప్రారంభించారు. అనంతరం డిపిఓ దేవకి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుని మంచి మార్కులు తెచ్చుకుని ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మీకు ఏమైనా ప్రాబ్లం ఉంటే మాకు తెలియజేయాలని విద్యార్థులతో అన్నారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రంగు అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పంచాయతీ సెక్రటరీ అనిత, మాజీ సర్పంచ్ పంగ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 నుండి 21 వరకు లయన్స్ ఇసామే ఫోరం: ఫోరం కార్యదర్శి , ఏరియా లీడర్ నరేందర్ రెడ్డి




తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 14 : ఇసామే ఫోరం అనే లయన్స్ సభ్యుల అత్యున్నత కార్యక్రమం కొద్ది రోజులలో జరగబోతోంది. ఈ ఫోరం లోని సభ్య దేశాలు, ఇండియా , సౌత్ ఏషియా , మిడిల్ ఈస్ట్ దేశాలు. ఈ దేశాలలో ప్రతీ సంవత్సరం ఏదో ఒక చోట ఈ ఫోరం సమావేశాలు జరుగుతాయి. అయితే ఈసారి మన హైదరాబాద్ లో జరుగుతుంది. దాదాపు పదిహేనేళ్ళ క్రితం ఈ ఫోరం మన హైదరాబాదులో ప్రతిష్టాత్మకంగా జరిగింది. ఈ సారి ఇంకా గొప్పగా వైవిధ్యంగా ఈ ఫోరం చేయాలని మన సంకల్పం. గాట్ కాన్స్టిట్యూషనల్ ఏరియా లీడర్ , పి ఐ డి లయన్ ఆర్ సునీల్ కుమార్ నేతృత్వంలో 2009లో ఇసామే ఫోరం మన హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. అట్లాగే ఇప్పుడు కూడా 320ఏ జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ గా ఉంటూ మన మల్టిపుల్ జిల్లా 320 ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ బాబు రావు గారితో కలిసి , పి ఐ డి సునీల్ కుమార్ చాలా ప్రత్యేక శ్రద్ధతో, చొరవతో రాత్రనకా పగలనకా కష్టపడుతూ ఈ ఫోరాన్ని విజయవంతం చేయాలని కృషి చేస్తున్నారు. ఇందుకు వీరికి మల్టిపుల్ జిల్లాల గవర్నర్లు , మాజీ గవర్నర్ లు తమవంతు సహకారం అందిస్తున్నారు , ఫోరం సెక్రటరీగా లయన్ ఎస్ నరేందర్ రెడ్డి ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ గారు మరియు మాజీ జిల్లా గవర్నర్ లయన్ జూలూరు రఘు గారు కోశాధికారి గా, ఫోరం కార్యక్రమాలు జరుగుతాయి. ఫోరం సర్వీస్ యాక్టివిటీ 1000 మంది అనాథలకు నిత్యావసర వస్తువులు అందించే బృహత్తర కార్యక్రమం. ఇందులో విలువైన వస్తువులను మాత్రమే అనుమతించారు. వివిధ జిల్లాల క్లబ్బులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయి. హైదరాబాదులో ఈ ప్రోగ్రాం జరగడం మన అదృష్టం. ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అటెండ్ అయ్యే అవకాశం లేని ఎంతో మంది సభ్యులకు ఇది చక్కని అవకాశం. వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని , తప్పక హాజరు కావాలని లయన్ నరేందర్ రెడ్డి ఆమంగల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా గవర్నర్ కోటేశ్వర రావు , పిడిజి జి. చెన్న కిషన్ రెడ్డి , ఫస్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డి, కేబినెట్ సెక్రటరీ సత్యనారాయణ, కేబినెట్ అదనపు కార్యదర్శి తాళ్ళ అంజయ్య , రీజియన్ చైర్ పర్సన్ తెప్ప శ్రీను , క్లబ్ అధ్యక్షుడు పి లక్ష్మా రెడ్డి , బాలాజీ నగర్ అధ్యక్షుడు డా.శ్రీనివాస్ రెడ్డి , కోశాధికారి జి నర్సింహ, పిఆర్ఓ పాషా , రీజియన్ సెక్రటరీ ప్రేమ్ కుమార్ రెడ్డి , క్లబ్ సీనియర్ నేతలు నటరాజ్ యాదయ్య, ఎమ్ చెంద్ర శేఖర్ , జూలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారా మిలటరీ కానిస్టేబుల్ గా మండల నంగునూరు వాసులు



తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 14 : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన కేంద్ర ప్యార మిలిటరీ కానిస్టేబుల్ గా నంగునూరు మండలానికి చెందిన ఇద్దరు యువకులు ఎంపికయ్యారు. నిన్న విడుదల చేసిన ఫలితాల్లో పోలబోయిన సందీప్ సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా, కీర్తి చందు సిఆర్పీఎఫ్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. గ్రామస్తులు వీరిని అభినందించారు. వీరి స్ఫూర్తిని యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.




## హిందూ వాహిని అధ్యక్షునిగా గౌరవ బోయిన చరణ్ ఎన్నిక



తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 14 : ఈరోజు నంగునూరు మండల కేంద్రంలో జరిగిన హిందు వాహిని సభలో తెలంగాణ రాష్ట్ర ప్రాంత సంపర్క్ సహా సంయోజక్ కస్తూరి భూమి రెడ్డి నంగునూరు మండల అధ్యక్షుడు ముక్కెర శ్రవణ్ కుమార్ యాదవ్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మరియు కార్యకర్తలు హాజరు అవ్వడం జరిగింది ఈ సభలో హిందూ మతాన్ని సనాతన ధర్మాన్ని ఎలా సంరక్షించుకోవాలి. భవిష్యత్తు కార్యకలాపాలు ఎలా నిర్వహించాలో చర్చించడం జరిగింది. ఈ సభలో నంగునూరు మండల కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగింది. గౌరవబోయిన చరణ్ అధ్యక్షుడిగా పొలసాని కృష్ణప్రసాద్ ఉపాధ్యక్షుడిగా దోమల సూర్య ను మండల జనరల్ సెక్రటరీ గా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా దిశా నిర్దేశం చేసినవారికి సన్మానంతో సత్కరించడం జరిగింది.

## పరవాడ లో ఏకగ్రీవంగా ఊర చెరువు తాగునీటి సంఘం ఎన్నిక



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 14: పరవాడ గ్రామంలో ఊరచెరువు ఆయకట్టు రైతు సంఘం ఎన్నిక నిర్వహించటం జరిగింది. ఈ యొక్క ఎన్నిక ప్రక్రియ పరవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల అధికారి గొందేరి రమణ నిర్వహించారు. ఈ యొక్క ఎన్నికల్లో సిరిపురపు సింహాచలం(అయ్యబాబు) ని అధ్యక్షుడుగా , ఏక్రీవంగా రైతులు ఎన్నికొన్నారు. అదే విధంగా రైతు సంఘం ఉపాఅధ్యక్షుడుగా డెక్క చెల్లరావు డైరెక్టర్లుగా చిరికి అప్పలనాయుడు , చుక్క గోపి, పైలా జగదీష్ , పైల అప్పారావు ను ఎన్నికొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు , నియోజకవర్గ జనసేనా పార్టీ ఇన్చార్జి పంచకర్ల ప్రసాద్ , పెద్ద చెరువు ఆయకట్టు రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు ,వార్డ్ మెంబర్ పైల హరీష్, టి డి పి నాయకులు పైల రామచంద్ర రావు , పైల బుజ్జి , బి జె పి నాయకులు కుంద్రపు సోమునాయుడు , తహసీల్దార్ అంబేద్కర్, ఎ.ఈ.ఓ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.